# Government Degree College, Pattikonda

# Department of Physical Education




**About the Department**

The Department of Physical Education of Government Degree College was established in 1988. The Department has dedicated itself to nurture potential in students and mould the youth of college by means of building a strong mind and best physique through right training in physical activities and exposure to develop their skills.

Currently One faculty member is working in the Department;

Sri: TapalShaik.Hussain:  M.P. Ed

## VISION

- Be the best and lead the rest in the sports education, research and training across the globe.

### MISSION

- To promote sports education in the areas of sports sciences, sports technology, sports management and sports coaching besides functioning as the national training center for select sports disciplines by adopting best international practices.

MOTTO

## Sports Excellence through Education and Training.

# Aims and Objectives

- **The aim and objectives of Department of Physical Education in the College is Wholesome Development of students' personality and provision of conditions for a complete living and well-being. To participate in activities that are physically fit, mentally stimulating, emotionally controlled and socially sound.**

**Gallery:**





S










Rayalaseema University Inter Collegiate Tournament our College Won
3rd Place (Cup) 2022-2023

## ఐసిటి ఇంటర్ టోర్నమెంట్ లో ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థుల ప్రతిభ

**పత్తికొండ, మెట్రో ఉదయం, (నవంబర్ 28):** రాయలసీమ యూనివర్సిటీలో జరిగిన ఐసిటి ఇంటర్ టోర్నమెంట్ లో పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాల విద్యార్థులు ప్రతిభ చాటారు. సోమవారం కర్నూలు జిల్లా పత్తికొండ పట్టణంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో టోర్నమెంట్ లో ప్రతిభ చాటిన విద్యార్థులను ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి అభినందించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి మాట్లాడుతూ.. ఈనెల 25, 26 తేదీలలో కర్నూలు రాయలసీమ యూనివర్సిటీలో ఐసిటి ఇంటర్ టోర్నమెంట్ ఫుట్ బాల్ గేమ్ జరిగిందన్నారు. ఈ గేమ్ లో తమ విద్యార్థులు ప్రతిభ చాటి మూడవ స్థానం దక్కించు కోవడం సంతోషంగా ఉందన్నారు. విద్యార్థులకు చదువుతోపాటు క్రీడలు అవసరమని అన్నారు. అనంతరం ప్రతిభ చాటిన విద్యార్థులకు మెడల్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ కెవి.సుబ్బయ్య, ఐక్యు ఏసి కోఆర్డినేటర్ డాక్టర్ ఉస్మాన్ అహ్మద్, కెమిస్ట్రీ అధ్యాపకురాలు డాక్టర్ నీరజాజి, పిడి టి.ఎస్. హుస్సేన్ మరియు విద్యార్థులు తదితరులు పాల్గొన్నారు.





# పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు

**స్మరణ న్యూస్,పత్తికొండ..**



పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఈరోజు 77వ స్వాతంత్ర దినోత్సవ వేడుకలు ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి పదవీ విరమణ చేసిన సైనికులను మరియు ప్రస్తుతం పని చేస్తున్న సైనికులను అతిథులుగా ఆహ్వానించారు. దేశ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి పిలుపుమేరకు కార్యక్రమానికి హాజరైన అధ్యాపకులు విద్యార్థులు అందరూ కలిసి పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ చేశారు. కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి మాట్లాడుతూ యువతలో కొరవడుతున్న దేశభక్తిని పెంపొందించడానికి మన దేశ ప్రధాని ఆజాది కా అమృత్ మహోత్సవ్ కార్యక్రమాన్ని చేపట్టి సంవత్సరం పాటు ప్రతిష్టాత్మకంగా వివిధ కార్యక్రమాలు నిర్వహిస్తూ విద్యార్థులలో యువతలో దేశం పట్ల గౌరవాన్ని భక్తిని పెంపొందించేందుకు కృషి చేశారని ప్రశంసించారు. నేడు మనం అనుభవిస్తున్న స్వతంత్రం ఎందరో అమరవీరుల త్యాగాల ఫలితమని, దేశ అభ్యున్నతిలో విద్యార్థులు భాగస్వాములు కావడం ద్వారా ఆ మహనీయుల త్యాగాలకు సరైన గౌరవం ఇచ్చినట్లు అవుతుందని అన్నారు. కళాశాల ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ మాట్లాడుతూ ప్రధాన మంత్రి గారి పిలుపు మేరకు మేరా మట్టి మేరా దేశ్ కార్యక్రమంలో భాగంగా నేలకు నమస్కారం, వీరులకు వందనం, పంచ ప్రాణ్ ప్రతిజ్ఞ, హర్ ఘర్ తిరంగా ర్యాలీ మొదలు కార్యక్రమాలు కళాశాల ప్రిన్సిపాల్, అధ్యాపకులు విద్యార్థులు కలిసి నిర్వహించామన్నారు. అనం తరం కార్యక్రమానికి విచ్చేసిన అతిధులు ప్రసంగించారు. మాజీ సైనికోద్యోగి గుడిసె నరసింహులు యాదవ్ మాట్లాడుతూ సైన్యం దేశ సరిహద్దుల్లో అలాగే భూకంపాలు, వరదలు, సునామి లాంటి విపత్కర పరిస్థితుల్లో ప్రాణాలను పణంగా పెట్టి పని చేస్తున్నారని అటువంటి వారి గౌరవాన్ని పెంపొందించేలా ప్రధానమంత్రి చేపట్టిన కార్యక్రమాలు తమకు ఎంతో సంతోషాన్ని మనోధైర్యాన్ని ఇస్తున్నాయని అన్నారు. అనంతరం మాజీ సైనికోద్యోగులు గుడిసె నరసింహులు, మల్లికార్జున అలాగే ప్రస్తుతం ఆర్మీలో పనిచేస్తున్న రామానాయుడు లను ప్రిన్సిపల్ మరియు కళాశాల సిబ్బంది సత్కరించారు.



# ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడాలి

పత్తికొండ పట్టణం, న్యూస్‌టుడే: 75 సంవత్సరాల స్వాతంత్ర్య దినోత్సవం సందర్భంగా ప్రతి భారతీయుడు ఆగస్టు 13, 14, 15 తేదీల్లో తమ ఇంటిపై జాతీయ పతాకాన్ని ఎగురవేయాలని డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి పేర్కొన్నారు. ఆజాదికా అమృత్ మహోత్సవ్‌లో భాగంగా 'హర్‌ఘర్ తిరంగా' కార్యక్రమాన్ని శుక్రవారం పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ఘనంగా నిర్వహించారు. కార్యక్రమంలో ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసరు సోమశేఖర్ మాట్లాడుతూ.. విద్యార్థులు ఈ విషయాన్ని గ్రామాల్లో విస్తృత ప్రచారం చేసి ప్రజలను చైతన్య పరిచి ప్రతి ఇంటిపై జాతీయ పతాకం రెపరెపలాడేలా చూడాలన్నారు. కార్ర్యమంలో వైస్ ప్రిన్సిపల్ కృపేంద్రరెడ్డి అధ్యాపకులు సుబ్బయ్య, నీరజాక్షి, శశిధర్, ఇందిర, సుభాష్, హుసేన్, అంజలి తదితరులు పాల్గొన్నారు.




బ్యానర్ ప్రదర్శిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ మాధురి



Rayalaseema University Inter Collegiate Tournament (ICT) Our College Students Selected for HOCKY (South Zone Bangalore University)2021-22



s

## జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపిక

పత్తికొండ: స్థానిక ప్రభుత్వ డిగ్రీ కళాశాల బీఎస్సీ మొదటి సంవత్సరం విద్యార్థి ఎం.నరసింహులు ఆయూ అంతర్ కళాశాలల పోటీల్లో ప్రతిభ కనబరిచి జాతీయ స్థాయి హాకీ పోటీలకు ఎంపికయ్యాడని కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మాధురి మంగళవారం తెలిపారు. ఈనెల 26 నుంచి 30వ తేదీ బెంగళూరులోని విశ్వవిద్యాలయంలో జరిగే జాతీయ స్థాయి హాకీ పోటీల్లో నరసింహులు పాల్గొంటాడన్నారు. వ్యాయామ ఉపాధ్యాయులు రఫీక్ అహమ్మద్, టీఎస్ హుసేన్, అధ్యాపకులు సుబ్బయ్య, ఉస్మాన్ బాషా, నీరజాక్షి తదితరులు నరసింహులును అభినందించారు.

# Rayalaseea University Inter Collegiate Tournament (ICT) Our College Students won Bronze medals 2021-2022

## ప్రతిభ చాటుకున్న విద్యార్థులు

### అభినందిస్తున్న ప్రభుత్వ డిగ్రీ కళాశాల ప్రిన్సిపాల్ మాధురి



పత్తికొండ ప్రతినిధి: (ఉదయం న్యూస్) పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో చదువుతున్న దుర్గాప్రసాద్(బి.కామ్), శ్రీనివాసులు(ఎంపీసీఎస్) విద్యార్థులు క్రీడల్లో తమ ప్రతిభను చాటుకున్నారు. డిసెంబర్ 27 వ తేదీ కర్నూల్ అవుట్ డోర్ స్టేడియంలో జరిగిన రాయలసీమ విశ్వవిద్యాలయ అంతర కళాశాల పోటీలలో పత్తికొండ గవర్నమెంట్ డిగ్రీ కళాశాల విద్యార్థులు షాట్ పుట్ లో దుర్గాప్రసాద్, జావలిన్ త్రో లో శ్రీనివాసులు తమ ఘనతను చాటుకున్నారు. ప్రిన్సిపల్ మాధురి మాట్లాడుతూ.. మా కళాశాల విద్యార్థులు రజత పథకాలు సాధించడం మాకు ఎంతో గర్వంగా ఉందని ఆనందం వ్యక్తం చేశారు. పోటీ క్రీడల్లో ఆసక్తి ఉన్న విద్యార్థులకు మా సహకారం ఎల్లప్పుడూ ఉంటుందని తెలిపారు. క్రీడల్లో పాల్గొని మరెన్నో విజయాలు సాధిస్తూ, ప్రభుత్వ డిగ్రీ కళాశాల కు మంచి పేరు, ప్రఖ్యాతులు తీసుకురావాలని అభినందించారు. ఈ కార్యక్రమంలో వైస్ ప్రిన్సిపాల్ కృపేందర్ రెడ్డి, వ్యాయామ అధ్యాపకుడు రఫిక్ అహ్మద్, సహాయ వ్యాయామ అధ్యాపకుడు టీఎస్ హుస్సేన్ మరియు కళాశాల బృందం, విద్యార్థులు పాల్గొన్నారు.

## పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవం

పత్తికొండ (ఉదయం న్యూస్)



పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా. మాధురి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రాం ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ గారు మాట్లాడుతూ యోగా భారత జీవన విధానంలో భాగమని కుల మత ప్రాంత వ్యత్యాసాలు లేకుండా అందరూ ఆచరించదగిన సంపూర్ణ ఆరోగ్య సూత్రమని అన్నారు. కళాశాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఉచిత యోగా తరగతులకు విద్యార్థులందరూ హాజరై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఏకాగ్రతను మెరుగుపరుచుకోవాలని వారు అన్నారు. ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ మాట్లాడుతూ పతంజలి మహర్షి రూపొందించిన యోగ సర్వ మానవాళికి ఆరోగ్య సూత్రావళి గా పనిచేస్తోందని నేడు యోగ విద్య దేశపు ఎల్లలు దాటి విశ్వ వ్యాపితం అయిందని అన్నారు. మన దేశ గౌరవ ప్రధాని శ్రీ నరేంద్ర మోడీ గారి చొరవ కారణంగా ఐక్యరాజ్యసమితి జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినోత్సవం గా ప్రకటించిందని, నాటి నుండి అనేక దేశాలు యోగాను అభ్యసిస్తూ, ఆచరిస్తూ, ఈరోజు యోగా దినోత్సవం జరుపుకుంటున్నారని, యోగా శారీరక ఆరోగ్యం తో పాటు మానసిక ఆరోగ్యాన్ని, చైతన్యాన్ని, ఏకాగ్రతను, నిలకడను, సదవకాశను ప్రసాదిస్తుందని అన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలిసి ఓంకారం, ప్రార్థన గీతం ఆలపించిన పిమ్మట సూక్ష్మ వ్యాయామాలతో మొదలుపెట్టి సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయించారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్ సుబ్బయ్య, ఐక్యూఎస్ సీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉస్మాన్ అహ్మద్, అధ్యాపకులు జయరాం, నీరజాక్షి, షబానా, శ్రీనివాసులు, సాయి శశిధర్, సూర్యచంద్ర, రామకృష్ణ, ఇందిరా దేవి, వీరాంజనేయులు, అఖిలాష్, మద్దిస్వామి, రవికాంత్, రంగస్వామి, రామాంజి, చంద్రశేఖర్, హుస్సేన్ మొదలగువారు పాల్గొన్నారు

# పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో అంతర్జాతీయ యోగా దినోత్సవమ్ వేడుకలు

## – ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.మాధురి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్.












పత్తికొండ, ఎక్స్‌ప్రెస్ న్యూస్ : అంతర్జాతీయ యోగా దినోత్సవాన్ని పురస్కరించుకొని పత్తికొండ ప్రభుత్వ డిగ్రీ కళాశాలలో ప్రిన్సిపల్ డా.మాధురి అధ్యక్షతన ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ ఆధ్వర్యంలో యోగా దినోత్సవం ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ డా.మాధురి, ఎన్ఎస్ఎస్ ప్రోగ్రామ్ ఆఫీసర్ సింగంశెట్టి సోమశేఖర్ లు మాట్లాడుతూ యోగా భారత జీవన విధానంలో భాగమని కుల మత ప్రాంత వ్యత్యాసాలు లేకుండా అందరు ఆచరించదగిన సంపూర్ణ ఆరోగ్య సూత్రమన్నారు. కళాశాలలో ప్రతిరోజు నిర్వహిస్తున్న ఉచిత యోగా తరగతులకు విద్యార్థులందరు హాజరై ఆరోగ్యాన్ని కాపాడుకోవాలని, ఏకాగ్రతను మెరుగుపరుచుకోవాలని వారు అన్నారు. పతంజలి మహర్షి రూపొందించిన యోగ సర్వ మానవాళికి ఆరోగ్య సూత్రావళి గా పనిచేస్తోందని నేడు యోగ విద్య దేశపు ఎల్లలు దాటి విశ్వ వ్యాపితం అయిందని అన్నారు. మన దేశ ప్రధాని నరేంద్ర మోడీ చొరవ కారణంగా ఐక్యరాజ్యసమితి జూన్ 21 ని అంతర్జాతీయ యోగా దినోత్సవంగా ప్రకటించిందని, నాటి నుండి అనేక దేశాలు యోగాను అభ్యసిస్తూ, ఆచరిస్తూ, ఈరోజు యోగా దినోత్సవం జరుపుకుంటు న్నారని, యోగా శారీరిక ఆరోగ్యంతో పాటు మానసిక ఆరోగ్యాన్ని, చైతన్యాన్ని, ఏకాగ్రతను, నిలకడను, నడవడికను ప్రసాదిస్తుందని అన్నారు. అనంతరం అధ్యాపకులు, విద్యార్థులు కలసి ఓంకారం, ప్రార్థన గీతం ఆలపించిన పిమ్మట సూక్ష్మ వ్యాయామాలతో మొదలుపెట్టి సూర్య నమస్కారాలు, యోగాసనాలు, ప్రాణాయామం, ధ్యానం చేయిం చారు. ఈ కార్యక్రమంలో కళాశాల వైస్ ప్రిన్సిపల్ డాక్టర్. సుబ్బయ్య, ఐక్యూఏసీ కోఆర్డినేటర్ డాక్టర్ ఉస్మాన్ అహ్మద్, అధ్యాపకులు జయరాం, నీరజాక్షి, షబానా, శ్రీనివాసులు, సాయి శశిధర్, సూర్యచంద్ర, రామకృష్ణ ఇందిరా దేవి, వీరాంజనేయులు, అభిలాష్, మద్రిస్వామి, రవికాంత్, రంగస్వామి, రామాంజి, చంద్రశేఖర్, హుస్సేన్ తదితరులు పాల్గొని అంతర్జాతీయ యోగా దినోత్సవమ్ వేడుకలు కార్యక్రమాన్ని విజయవంతం జేశారు.



Rayalaseea University Inter Collegiate Tournament (ICT) Our College Student won Selected Kho-kho (South Zone Kakatiya University) 2021-2022



Rayalaseea University Inter Collegiate Tournament (ICT) Our College Student won Selected (FOOTBALL) (South Zone University of Calicut, Calicut ) 2022-2023



**Rayalaseea University Inter Collegiate Tournament (ICT) Our College Student won Selected (CRICKET) (South Zone Reva university,Bangalore) 2022-2023**











narzo Shot on narzo 50A


narzo Shot on narzo 50A
2023/09/14 15:21





# INDOOR GAMES








narzo Shot on narzo 50A
2023/09/14 15:32





# Clean and Green











By
Sri.T.S.Hussain
Lecturer-in-Physical Education
Government Degree College, Pattikonda